# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



శుక్రవారం 24 జనవరి 2025


## దేవత విగ్రహాల పరిశీలించిన పురావస్తు శాఖ అధికారి

**తంబళ్లపల్లె జనవరి 23 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటిగడ్డ పల్లి సమీప పొలంలో చెన్నకేశవ, శంకరాచార్య, అమ్మవారు విగ్రహాలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ విషయమై తాసిల్దార్ హరికుమార్, ఎస్ఐ లోకేష్ రెడ్డిలు రెండు సార్లు పరిశీలించి పురావస్తు శాఖ అధికారులకు సమాచారం అందించారు. గురువారం తాసిల్దార్, పురావస్తు శాఖ టెక్నికల్ అధికారి రాఘవ విగ్రహాలను పరిశీలించి విగ్రహాలు దొరికిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించి ఇక్కడ ఎలాంటి తవ్వకాలు జరపరాదని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మూడు దేవత విగ్రహాలను కోటకొండ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామ పెద్దల సమక్షంలో భద్రపరిచారు. కోటకొండ ఏటిగడ్డ పల్లి వద్ద విగ్రహాలు బయటపడిన విషయం దావానలంగా వ్యాపించడంతో పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చి విగ్రహాలను దర్శించుకుని పూజలు నిర్వహించడం విశేషం.

## భూ రీ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

**సిద్దవటం, జనవరి 23, ప్రభాతవార్త:**



సిద్దవటం మండల పరిదిలోని గుండ్లమాల రెవెన్యూ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా జరుగుతున్న భూ సర్వే కార్యక్రమాన్ని కడప ఆర్డీవో పి.జాన్ ఇర్విన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 4వ తేదీ నుంచి ప్రవేశపెట్టిన భూ రీ సర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలని ఏదైనా సమస్యలుంటే సర్వే జరిగే చోట నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూమి, రైతు పట్టాల భూమి రీ సర్వే ఎంత విస్తీర్ణం చేశారంటూ ఇన్ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలతను వివరాలు అడిగి సేకరించారు. అనంతరం వీఆర్వోలకు సర్వేయర్లకు భూ రీ సర్వేపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు, వేదాలు వల్లించినట్లుంది

**రాయచోటి, జనవరి23 ప్రభాత వార్త**

వైకాపా నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని రాష్ట్ర రవాణా, యుజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈమధ్య కాలంలో రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం, రాచపల్లి పంచాయతీలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను మంగళవారం అధికారులు చట్టబద్ధంగా తొలగించడం జరిగింది. దీంతో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, అక్రమ నిర్మాణాల తొలగింపును అడ్డుకోవడం బాధాకరమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఏమి చేయకుండా నేడు విద్యార్థులకు ఎంతో అసౌకర్యంగా, రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగిస్తుంటే వైకాపా నాయకులు ఆపడం మంచిదికాదన్నారు చట్ట వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టే వారిని ప్రోత్సహించడం వైకాపా నాయకులకే చెల్లుతుందన్నారు. అక్రమ నిర్మాణాల వల్ల పలుమార్లు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రజలు గాయపడ్డారన్నారు. దుకాణాల వెనక ఉన్న పాఠశాలలో దుకాణదారులు చెత్తాచెదారాలతో అసౌకర్యం చేయడం వల్ల విద్యార్థు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో దుకాణాలను తొలగించడం జరిగిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం శ్రీకాంత్ రెడ్డి తప్పుడు మాటలు, తప్పుడు పనులు చేపించడం సిగ్గుచేటన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇంటిపై విమర్శించడం బాధాకరమన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైకాపా అధికారంలో ఉండి ఏమీ చేయలేక ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్డీఏ ముఖ్య నాయకులు మంత్రులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో పాలన సజావుగా, రాజ్యాంగబద్ధంగా నడుస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతి చోట్ల దౌర్జన్యాలు, అఘాత్యాలు జరిగాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎటువంటి అలజడి లేకుండా ప్రశాంతంగా పాలన సాగిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ పెద్దన్నలాగా ఉంటున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వంపై శ్రీకాంత్ రెడ్డి విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజకవర్గంలో నీతి నిజాయితీ పాలనను కొనసాగించాలన్నారు.



### లోకేష్ చొరవతో స్వదేశానికి చేరిన

## కడప వాసి మృతదేహం

**కడప జనవరి 23, ప్రభాతవార్త:**

గుండెపోటుతో మస్కట్‌లో మృతిచెందిన యువకుడు షేక్ అనీష్ అన్సారీమంత్రి లోకేష్ చొరవతో స్వదేశానికి చేరిన కడప వాసి మృతదేహం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మస్కట్ లో మృతి చెందిన కడప బిస్మిల్లా నగర్ కు చెందిన యువకుడు షేక్ మహ్మద్ అనీష్ అన్సారీ మృతదేహం స్వదేశానికి చేరుకుంది. జీవనోపాధి కోసం 32 ఏళ్ల అనీష్ అన్సారీ మస్కట్ వెళ్లారు. అయితే గుండెపోటుకు గురికావడంతో ఈ నెల 18న మరణించాడు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా సాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. అనీష్ అన్సారీ మృతి బాధాకరమని, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా ఏర్పాట్లుచేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. తన టీం ద్వారా అన్సారీ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించారు.

## ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్లు ఇచ్చే రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జనవరి 23 ప్రభాతవార్త**

ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్లు ఇచ్చే రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని విసి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ కార్పొరేషన్ మైనారిటీ కార్పొరేషన్ మరియు బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎల్డిఎం ఆంజనేయులు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 2024 25 సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 690 యూనిట్లకు గాను 11 కోట్ల 97 లక్షల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నట్లుగా తెలిపారు. రవాణా శాఖకు సంబంధించి 50 శాతం సబ్సిడీ, పశుసంవర్ధక శాఖకు సంబంధించి 40 సబ్సిడీ ఐ ఎస్ బి శాఖకు సంబంధించి 60 సబ్సిడీ, వ్యవసాయ శాఖకు సంబంధించి 50 సబ్సిడీ ఇస్తూ బ్యాంకులు రుణాలు అందజేస్తాయని తెలిపారు. ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్ లో ఈ డి బ్రహ్మయ్య మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఈ రుణాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్లు నిబద్ధతతో పనిచేసి లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డీఎం ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి (ఎఫ్ఎసి) మరియు మైనారిటీ కార్పొరేషన్ల ఈడీ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



**బద్వేల్ రూరల్ , జనవరి 23, ప్రభాత వార్త**

బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మెడికల్ ఆఫీసర్ డా క్టర్ జె. వినయ్ కుమార్, నేషనల్ క్వాలిటీ ఆఫీసర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ముఖాముఖి కార్యక్రమం జరగడమైంది,. ఈ కార్యక్రమం లో నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్స్ వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమల పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అదేవిధంగా ఔషధాల యొక్క రిజిస్టర్స్, రిపోర్ట్స్ మరియు ప్రతి ఒక్క కార్యక్రమం పైన ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ సంబందించిన పోస్టర్స్, బ్యానర్స్ ప్రాపర్‌గా డిస్ప్లే చేశారు. లబ్ధిదారులకు సరైన వైద్యము సకాలంలో అందిస్తూ, ఆరోగ్య సేవలు మెరుగుపరవలసినదిగా పేర్కొనడమైనది. అదేవిధంగా మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు సరైన సమయంలో వ్యాధి నిరోధ టీకాలు ఇవ్వడం. వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ ను నివారణ చేయవలసినదిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో నేషనల్ క్వాలిటీ అసురెన్స్ స్టాండర్డ్స్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ కే వెంకటమ్మ, ఏ. ఎన్. యంలు విజయశాంతి, రమాదేవి, వాణిశ్రీ, ఆశాలు జయమ్మ, స్వరూప రాణి పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ ఎస్టీ కేసులపై డిఎస్పీ విచారణ

**రామసముద్రం జనవరి 23 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఈరోజు రామసముద్రం మండల అధ్యక్షుడు గంగాధర్ మాదిగ మరియు ఎంఎస్పి మండల ఇంచార్జ్ కొండప్ప సార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథులుగా హాజరైన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగ గారు విచ్చేసి మొన్నటి రోజున మాదిగల పైన చదువుకున్న పిల్లలపై అక్రమ కేసులు పెట్టిన సందర్భంలో ఈరోజు రిమాండ్ కి వెళ్లిన కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన జిల్లా నాయకులు డిఎస్పి తో మాట్లాడి వివరణ ఇవ్వడం జరిగింది అలాగే ఎస్సై సుబ్బయ్య సార్ గారితో మాట్లాడి దళిత జాతికి సంబంధించిన కేసులు ఏమైనా వచ్చిన పూర్తి స్థాయిలో విచారణ కోరి నిజా నిజాలు తెలుసుకొని ఎఫ్ఆర్ చేయాలని తెలియజేసి అరెస్టు అయిన పిల్లల కుటుంబాలను భరోసా మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది ఇక ప్రెస్ మీట్ సమావేశంలో మండల యువసేన అధ్యక్షులు ప్రశాంత్ మాదిగ మండల కార్యదర్శి కిట్టు శివ హరి గిరి నర్సింలు మనోహర్ వెంకటేష్ మరియు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యురేనియం బాధితులకు అండగా ఉంటాం

**పులివెందుల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**



యురేనియం ప్రాజెక్ట్ బాధితులకు అండగా ఉంటామని డిప్యూటి ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి పలు సమస్యలతో పాటు యురేనియం ప్రాజెక్ట్ వల్ల బాధితులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు.

## ఫేక్ డాక్యుమెంట్ లతో వ్యవసాయ రుణాలు వ్యక్తి అరెస్ట్

**కడప జనవరి 23, ప్రభాతవార్త:**



కమలాపురం మండలం, కంచెన్నగారిపల్లె గ్రామ క్రాస్ రోడ్డు దగ్గర కడప జిల్లా, శ్రీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు కడప SDPO వెంకటేశ్వర్లు, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్. రోషన్ పర్యవేక్షణలో కమలాపురం SI U. ప్రతాప్‌రెడ్డి వారి సిబ్బంది అక్రమ ధనార్జన కోసం ఫేక్ డాక్యుమెంట్‌లను క్రియేట్ చేసి వ్యవసాయ భూములపై క్రాప్‌లోన్లను తీసుకుని రైతులను ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి పై విధంగా క్రియేట్ చేసిన ఫేక్ డాక్యుమెంట్‌లను స్వాదీన పరచుకుని రిమాండ్‌కు పంపడం అయినది. గతంలో కమలాపురం MRO ఆఫీస్ నందు యల్లారెడ్డిపల్లె గ్రామ పంచాయతీ VRO గా విధులను నిర్వర్తించిన అంజి రామాంజి అను వ్యక్తి తను విధులు నిర్వర్తిస్తున్న పరిధిలోని దీరీగి భూములు, కొండలు, గుట్టలు, ఇతర భూములకు సంభందించి ఇప్పుడు అరెస్ట్ కాబడిన మూల నాగేశ్వర రెడ్డి తో కలిసి ఫేక్ డాక్యుమెంట్ లను తయ్యారు చేసి వాటి ద్వారా ఆన్ లైన్ లలో వివరాలను మ్యుటేషన్ చేసి పై అన్ని ఫేక్ డాక్యుమెంట్ లతో బ్యాంకు ల నుండి ఎక్కువ మొత్తంలో క్రాప్ లోన్ లను తెచ్చుకుని సదరు డబ్బును సమానంగా పంచుకోవడం అయినది. ఆ విధంగానే కమలాపురం మండలం, యల్లారెడ్డిపల్లె పంచాయతీలోని సర్వే నంబర్ 645 నందు గల గండి సుబ్బ లక్షుమ్మ అనే రైతు కు చెందిన భూమి రికార్డు లను ఫేక్ డాక్యుమెంట్ ల ద్వారా తమకు అనుకూలంగా మ్యుటేషన్ చేసుకుని ప్రొద్దటూరు టౌన్ నందు గల కెనరా బ్యాంకు నుండి ళ్ళి.2,50,000/ రూపాయల డబ్బును క్రాప్ లోన్ తీసుకుని పై డబ్బులను తమ సొంతానికి వాడుకోవడం అయినది. ముద్దాయిలు ఈ విధంగానే ఇంకా నేరాలకు పాల్పడడం జరిగింది. కేసు విచారణలో ఉన్నది ఇందుకు పాత్రులు అయిన మిగిలిన వారిని అదుపులోనికి తీసుకోవలసి ఉన్నది. ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసిన డాక్యుమెంట్‌లు కమలాపురం మండలం, యల్లారెడ్డిపల్లె పంచాయతీలోని సర్వే నంబర్ 645 నందు గల గండి సుబ్బ లక్షుమ్మ అనే రైతుకు చెందిన భూమికి సంభందించిన ముద్దాయిలు. కేసు విచారణలో ఉన్నది పై విధంగా నేరానికి పాల్పడిన మిగిలిన వారిని అదుపులోనికి తీసుకోవలసి ఉన్నది.

### జయంతి తప్ప

## వర్ధంతి లేని గొప్పనేత నేతాజీ

**రాజంపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**

జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు.బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు అర్పించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఖి స్వాతంత్రం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు,పోరాడి సాధించుకోనే హక్కు అనే నినాదంతో సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మంత్రంలా వినిపించిన సమర నినాదం అన్నారు. భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడని పేర్కొన్నారు. జననమే తప్ప మరణం లేని మహా నేత భారత దేశ ప్రజల హృదయాల్లో ఖినేతాజీఖిగా చిరస్థాయిగా నిలచిన అమరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ పట్టణ ,ఉపాధ్యక్షులు తోట నగేష్, రాజంపేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్, బిజెపి నాయకులు రమణారెడ్డి, రమేష్, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులు లేని ఆంధ్రనే లోకేష్ లక్ష్యం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



**రాజంపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**

నిరుద్యోగులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యంఅని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. గురువారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను జగన్మోహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. లోకేష్ గ్రీన్ జోన్ పేరిట పోలి చెరువు నుంచి అతిరాల ఆలయం వరకు 2000 మొక్కలు నాటేందుకు చమర్తి జగన్ మోహన్ రాజు శ్రీకారం చుట్టారు. జగన్ రాజు పిలుపుతో పెద్ద ఎత్తున తెలుగు యువత లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసేందుకు తరలి వచ్చారు. 350 మంది పైబడి యువకులు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి తమ బాధ్యతను చాటుకున్నారు.మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం వేడుకలను జగన్మోహన్రాజు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యాశాఖ పథకాలకు పలు రంగాలలో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా యువగళం రథసారథి, కార్యకర్తల సంక్షేమ పెన్నిధి, నవశకానికి వారధి రాష్ట్ర భవిష్యత్తుకు అసలైన నేత లోకేష్ అని అభివర్ణించారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్టీ నాయకులు గన్నె సుబ్బనర్సయ్య నాయుడు, డిఆర్ఎల్ మనీ, సుబ్రహ్మణ్యం నాయుడు, బాపనయ్య నాయుడు, టేక్స్మో మల్లికార్జున్, అబూబకర్ ,జగదాబి పట్టాభిరాజు, డాక్టర్ డివిఎస్ రాజు, తేజాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి.. అండగా ఉంటా : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

**బద్వేలు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త**

అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులకు తప్పుడు కేసులతో భయబ్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీ చర్యలకు ఏ ఒక్కరు అధైర్పడవద్దన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. బద్వేలు మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి బెయిల్ పై విడుదలైన సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులతో వారు సంక్రాంతి పండగ పూట కుటుంబ సభ్యులకు దూరంగా జైల్లో ఉండడం బాధాకరమని వారి కుటుంబ సభ్యుల మనోవేదనను చూసినప్పుడు చాలా బాధేసింద న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబ సభ్యుడిలా తోడుగా నిలుస్తామన్నారు. అధికార పార్టీ వారు చేస్తున్న వేదింపులకు సమిష్టిగా ఎదుర్కొందామన్నారు. ప్రభుత్వాలు వస్తూంటాయి, పోతుంటాయని, న్యాయం, ధర్మం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ మునయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు పోలి రెడ్డి,చెన్న కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, శ్రీరాములు, రాష్ట్ర సగర విభాగ అధ్యక్షులు బంగారు సీనయ్య, కౌన్సిలర్ సత్యం, మోలాలి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే డాక్టర్ సుధా :**

15,వ వార్డు వైసిపి కౌన్సిలర్ రెడ్డయ్య అల్లుడు మర్రిపాడు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రిమ్స్ కు తరలించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా వెంటనే రిమ్స్ హాస్పిటల్ వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు, హాస్పిటల్లో వెంటనే రోగికి స్కానింగ్ మరియు వివిధ రకాల ప్రత్యేక పరీక్షలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు, డాక్టర్ సూచనలను పాటిస్తూ తొందరగా కోలుకోవాలని అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**పులివెందుల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**



పులివెందులలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో మొదట ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, తదంతరం నాయకులు నేతాజీ ఘనత ను గురించి, స్వాతంత్ర ఉద్యమం లో ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి, హాఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమోళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది యాజమాన్యం బోర్డు కర్నూలు నందు ఏర్పాటు చేయాలి



**మైదుకూరు, జనవరి 23,ప్రభాతవార్త:**
కడప జిల్లా అధ్యక్షుడు రైతు నాయకుడు ఏవి రమణ మాట్లాడుతూ కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలు నందు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇప్పటివరకు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన ప్రభుత్వ కార్యాలయాలు హైదరాబాదులోనే కొనసాగడం చాలా దారుణమని అందులో రైతులకు సంబంధించిన కృష్ణానది యాజమాన్య బోర్డ్ కార్యాలయము కూడా ఉన్నదని, కృష్ణానది నీరు ప్రవహిస్తున్న రాయలసీమలో కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేయాలని. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రులుగా పరిపాలించిన రాయలసీమ వాసులైన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం, రాయలసీమ ప్రజల,రైతుల సమస్యల కోసం పని చేయలేదని. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిధులు హైదరాబాద్ అభివృద్ధి కోసం కేటాయిస్తే, రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో నిధులు అన్ని కూడా విజయవాడ, విశాఖపట్నం పట్టణాల అభివృద్ధికి పోలవరం లాంటి నీటి ప్రాజెక్టులకు కేటాయిస్తున్నారని, రాయలసీమలో గత 20,30 సం"లుగా పెండింగ్లో ఉన్న రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు లైన తెలుగు గంగ,గాలేరు నగరి, హంద్రీ నీవా ప్రాజెక్టులు పూర్తి కోసం నిధులు కేటాయించక పోవడం చాలా దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి నియోజకవర్గ నాయకులు సహదేవుడు, మురళీ, రామయ్య, శేఖర్, రమేష్,నాగభూషణం,పెద్ద సుబ్బన్న, పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ర్యాలీ




**జమ్మలమడుగు, జనవరి 23, ప్రభాతవార్త:**
రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ చీఫ్ బాలు నాయక్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పట్ల అవగాహన కల్పించేందుకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల తరుపున జమ్మలమడుగు ఈఈ, డీఈలు మరియు మండల ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, తదితర ఇతర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా భద్రతా ఆవశ్యకతను గురించి అతివేగంగా నడపరాదని నినాదాలు చేశారు. ఈ ర్యాలీని పంచాయతీరాజ్ ఈఈ ఆఫీస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు మరియు ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## విద్యార్థినులు సామాజికస్పృహ కలిగి ఉండడం చాలా అవసరం

**కె.వి.పల్లి, జనవరి 23 ప్రభాతవార్త ః**



విద్యార్థినులు సామాజికస్పృహ కలిగి ఉండడం చాలా అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ అన్నారు. గురువారం కెవి పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సామాజిక పరిస్థితులు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల వల్ల బాలికల మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ట్రాపింగ్ వంటి ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. అలాగే పౌష్టికాహారం, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 181 ఎలాంటి సమయాల్లో వినియోగించుకోవాలి, ఫోక్సో చట్టం 2012, బాల్య వివాహ చట్టం 2006 గురించి తెలిపారు. చివరిగా ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ సోషల్ వర్కర్ లావణ్య, మహిళా పోలీస్ శివకుమారి, రెడ్డమ్మ, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:**
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో పశుఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలను మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ప్రారంభించారు. అనంతరం సహాయ సంచాలకులు డా.కె.వెంకటముని నాయుడు మాట్లాడుతూ మండలంలోని అన్ని పశువులు, దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును రైతులకు అందజేయడం జరిగింది. ప్రతి రైతు సేవా కేంద్రానికి రెండు చోట్ల పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గురువారం జరిగిన శిబిరాల్లో 1200 గొర్రెలకు, 200 పశువులకు నట్టల నివారణ మందు రైతులకు సరఫరా చేయడం జరిగింది. పిడుదుల నివారణ మందు కొట్టడం జరిగిందన్నారు. 25 పశువులకు గర్భకోస వ్యాధుల చికిత్స చేయడం జరిగింది. రైతులకు గర్భకోశ వ్యాధులపైన పశుగ్రాసం పెంపకంపైన మినరల్ మిక్చర్ వాడకంపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి, మర్రికుంటపల్లె టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, కలికిరి మండలం టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు కొటాల చల్లయ్య, టీడీపీ యువ నాయకులు చెన్నభసవయ్య, కార్తీక్, పలువురు టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు టీడీపీలు చేరిక

**కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:**
మండలంలోని బొంతలవారిపల్లె నుంచి గురువారం ఎమ్మెల్యే కిశోర్కుమార్రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. విశ్వనాథశెట్టి సర్పంచ్ లక్ష్మిప్రసన్న కమలనాథ్ల ఆధ్వర్యంలో సుధాకర్, నాగరాజ, రెడ్డప్ప, శ్రీనాథ్, గంగాధర్, మునీంద్ర, గుర్రయ్య, ఆనంద్, చర్ల రాజన్న, బత్తల చిన్నప్ప, ప్రసాద్, శ్రీనివాసులు, రామయ్య తదితర 20 కుటుంబాలు తెదేపాలో చేరాయి.



## పశువైద్య శిబిరం విజయవంతం

**సుండుపల్లి, జనవరి 23, ప్రభాత వార్త:**
మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి, కటారుముడుకు ,గ్రామాలలో గురువారం పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 58 పశువులకు ప్రధమ చికిత్స, 4 గర్భకోశా సమస్య గల పశువులకు, 3 పశువులకు కుత్రిమ గర్భధారణ, 21 పశువులకు సూలు పరీక్ష, 48 పశువులకు 34 దూడలకు 895 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 324 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.



## పోషకలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలి



**రామాపురం; జనవరి 23, ప్రభాతవార్త**
పాల దిగుబడి బాగా రావాలంటే పాడిపశువులకు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలని మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీలో పుత్తుకూరుపల్లి బండపల్లి దళితవాడ లో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి 2940 గొర్రెలు మేకలకు .52 పశువులకు 48 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు . 32 పశువులకు ప్రథమ చికిత్స అందించారు మూడు గర్భకోశ సమస్యలు గల పశువులకు 4 పశువులకు సూలు పరీక్షలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పాల దిగుబడి బాగా రావాలంటే పోషకాలు గల మేలు రకం పచ్చిగడ్డి పశువులకు ఆహారంగా అందివాలన్నారు పశువుల పాకలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు పశువులకు చిన్నపాటి సమస్య వచ్చినా పశు వైద్యాధికారులను సంప్రదించి వారీ సూచనలు సలహాలను తీసుకొని పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర పశువైద్య బృందం రైతులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి వాటర్ ప్యూరిఫైయర్

**రామాపురం ; జనవరి 23, ప్రభాత వార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో గురువారం బండపల్లి మహావిష్ణు దేవాలయం దగ్గర శ్రీ సాయి వెంకయ్య స్వామి కసిరెడ్డి నాయన అనాధాశ్రయంకు వాటర్ ప్యూరిఫైయర్ ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ట్ ఛైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ), లయన్ ఆంజనేయులు, దాత కుటుంబ సభ్యులు చింటు, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**రామాపురం; జనవరి 23, ప్రభాత వార్త**
మండలంలోని ఆదర్శ పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉందని రవాణా శాఖ మంత్రి కి తెలియజేయడంతో వెంటనే ఆయన స్పందించి నీటి సమస్య పరిష్కరించేందుకు నూతన బోరు వేయడం జరిగిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మోడల్ స్కూల్ నందు నీటి సమస్య అధికంగా ఉందని విద్యార్థులు గతంలో మంత్రివర్యులను కోరగా దీంతో గురువారం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఏపీ మోడల్ స్కూల్ నందు నూతన బోరును ప్రారంభించడం జరిగింది. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రారంభించిన బోర్లు నీరు బాగా పడటంతో పాఠశాలకు శాశ్వత నీటి పరిష్కారం జరిగిందని అభ్యర్థన పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలా దేవి ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సురేందర్ రెడ్డి చిలేఖాంపల్లి శివారెడ్డి. శివశంకర్రెడ్డి శివారెడ్డి దేవదర్శన్ రెడ్డి సహదేవరెడ్డి మోనిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ రమేష్ లక్ష్మిరెడ్డి మల్లికార్జునకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**తంబళ్లపల్లె. జనవరి 23 ప్రభాతవార్త ః**
మండల కేంద్రంలో తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం ఎన్టీఆర్ చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్లో మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ వర్గం టిడిపి నాయకులు ఐటీ మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిసి నాయకుడు పురుషోత్తం, రైతు నాయకుడు వెంకట్ రెడ్డి, హైస్కూల్ కమిటీ ఛైర్మన్ వీరాంజనేయులు, తెలుగు యువత అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.





## నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

**వీరబల్లి, జనవరి 23, ప్రభాత వార్త:**



సీనియర్ టీడీపీ నాయకులు తాటిగుంట్ల శ్రీధర్ రెడ్డి స్వగృహం నందు నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి కేక్కట్ చేసారు. ఈ సందర్బంగా లోకేష్ బాబు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని అలాగే భవిష్యత్తులో మరిన్ని పెద్ద పదవులు చేపట్టాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టీడీపీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వే ద్వారా భూ వివాదాలు పరిష్కారం



**పీలేరు, జనవరి 23ప్రభాతవార్తః**
రీసర్వేతో దీర్ఘకాలికంగా వివాదాలు నడుస్తున్న భూములపై పరిష్కార మార్గం లభిస్తుందని జిల్లా రీ సర్వే అధికారి భరత్కుమార్ అన్నారు. గురువారం పీలేరు మండలంలోని వేపులబైలు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో రీసర్వే ప్రారంభమైంది. ఈసందర్బంగా రెవెన్యూ అధికారులు రికార్డులు, మ్యాప్లు ఆధారంగా రీ సర్వే ప్రారంబించారు, కొలతలు వేసి భూములకు సరిహద్దులు గుర్తించి సర్వే రాళ్ల ఏర్పాటుచేస్తున్నారు. రైతులు అధికారులకు సహకరించి రీ సర్వే చేయించుకుని భూ వివాదాలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూసుకోవాలన్నారు. దీంతో రైతులు వివిధ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం ఉండదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ సర్వే అధికారి గురివిరెడ్డి, పీలేరు డిటీ. సుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ కిరణ్మయి. వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి నగర్లో రోడ్డును అభివృద్ధి పరచండి

**ప్రొద్దుటూరు జనవరి 23 ప్రభాతవార్త**



పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు వసంతపేట శ్రీ షిరిడి సాయిబాబా గుడి ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మి నగర్ లో రోడ్లు వేసి అభివృద్ధి పరచాలని ఆ ప్రాంత వాసులు మున్సిపల్ కమిషనర్కు విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా 8 మంది ఇంటి యజమానులు కలిసి తమ సొంత స్థలంలో కొత్తగా ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎయిర్టెల్ కాలనీగా అభివృద్ధి చేశామన్నారు సదరు కాలనీ నందు రోడ్డు ఏర్పాటుకు 20 అడుగుల స్థలాన్ని వదులుకొని ప్రొద్దుటూరు మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం వారి నియమ నిబంధనల మేరకు జిల్లా నిర్మాణం చేపట్టామన్నారు సదరు 20 అడుగుల రోడ్డును ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేయుటకు సమ్మతించుకొని సదరు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యతను మరియు పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేసుకున్నట్లు పైన తెలిపిన రోడ్డు మధ్యలో మురుగునీటి కాలువ నిర్మాణములు చేపట్టి సదరు రోడ్డును అభివృద్ధి పరచగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తలారి రమేష్, కాచన శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నట్టల నివారణ ద్వారా
## గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉంటాయి



**గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):**
నట్టల నివారణ మందులు తాపించడం ద్వారా గొర్రెలు, మేకలు ఆరోగ్యవంతంగా ఉంటాయని జిల్లా పశువైద్య డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం చీమలచెరువుపల్లి పంచాయతీ కమలామర్రిలో పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణమందులను తాపించడం ద్వారా గొర్రెలు కడుపులో ఉన్న నులిపురుగులు నశించిపోతాయని తద్వారా అవి ఆరోగ్యవంతంగా తయారవుతాయన్నారు. అనంతరం నట్టల నివారణ మందులను గొర్రెలకు, మేకలకు తాపించారు. ఈ కార్యక్రమంలో ఏడీ డాక్టర్ ప్రసాద్నాయక్, స్థానిక నాయకులు రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27 చౌక దుకాణాలకు 38 దరఖాస్తులు

**యర్రగుంట్ల జనవరి 23 ప్రభాతవార్త**
మండల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లకు శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరీక్ష ఉంటుందని తహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగుంట్ల మండలంలో సుమారు 27 చౌక దుకాణాలకు గాను 38 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారందరికీ శుక్రవారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు అందరూ హాల్ టికెట్ వెంట తీసుకుని వెళ్లాలన్నారు. ఈరోజు తహసిల్దార్ కార్యాలయంలో అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేశామన్నారు. అభ్యర్థులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు.

## మాలేపాడులో ఉచిత వైద్య శిబిరం



**యర్రగుంట్ల జనవరి 23 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఆరోగ్య శిబిరాలలో భాగంగా మాలేపాడు గ్రామంలో గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా 326 గేదెలకు, 57 జూడలకు, 238 మేకలు గొర్రెలకు నివారణ ఇచ్చారని అసిస్టెంట్ డైరెక్టర్ రమణారెడ్డి తెలిపారు. 8 గేదెలకు గర్భకోశ నివారణ చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల అసిస్టెంట్ డైరెక్టర్ మునేయ్య, కోట్ల దుర్తి చిలమకూరు పశువు వైద్యాధికారు జ్యోతి, మహేశ్వర్రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి రోడ్డు మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు జనవరి 23 ప్రభాత వార్త:**



నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి ఇటీవల ప్రమాదాలకు నిలయంగా మారిన విషయం విధితమే, ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రధాన రహదారి రోడ్డు పనులను రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రమాదాలకు నిలయంగా మారుతున్న ప్రధాన రహదారికి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు పనులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా హైవే రోడ్ అయినందున ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలమయం అయిందని ఈ గుంతలను సంక్రాంతికి ముందే పూర్తి చేయాలని ఉద్దేశంతో ఎట్టకేలకు గురువారం నుండి మరమ్మత్తులను చేపట్టినట్లు అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ పోలీ సుబ్బారెడ్డి, మరియు రూపానందరెడ్డి తనయులు ముక్క విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి తో పాటు ఉమ్మడి పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మోటారు వైరు చోరీపై ఫిర్యాదు

**పీలేరు, జనవరి 23 ప్రభాతవార్తః**
పీలేరు మండలం తలపుల పంచాయతీ అప్పిరెడ్డిగారిపల్లెకు చెందిన రెడ్డెప్ప నాయుడు తమ వ్యవసాయ బోరు వద్ద 20 మీటర్లు వైరు చోరీకి గురైందని గురువారం పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైరు చోరీకి గురికావడంతో వ్యవసాయ పొలానికి నీరు పట్టించలేకపోయానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రోజు మోటరు వైరే కదా అని వదిలిపెడితే రేపటి దినం మోటారు కూడా చోరీకి గురయ్యే ప్రమాదం లేకపోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## రాజ్యాంగ స్ఫూర్తి ప్రతి పౌరునికి తెలియాలి



**బద్వేలు అర్బన్, జనవరి 23, ప్రభాత వార్త**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, బద్వేల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రకటనల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బద్వేల్లోని వివిధ కళాశాలల్లో రాజ్యాంగ ప్రకటనల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా విజయ జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగంపై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ పట్టణ అధ్యక్షుడు అచ్యుత రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ, గుర్రప్ప, సుధాకర్ రెడ్డి,నరసింహ యాదవ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## లారీ డీకొని ఇద్దరు మృతి

**రామసముద్రం జనవరి 23 ప్రభాతవార్త**



మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి. వివరాలు మండలంలోని వనగానిపల్లె వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పుంగనూరు మండలానికి చెందిన గంగాధర్, మల్లిరెడ్డి వెంకటరమణ రెడ్డి ద్విచక్ర వాహనంపై పుంగనూరుకు వెళుతుండగా నాయుడుపేట నుండి చిక్బలాపురం వైపు వస్తున్న లారీ డీకొని ఇద్దరు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరక్షరాస్యత నిర్మూలన ఉల్లాస్ లక్ష్యం



**వీరబల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**
నిరక్షరాస్యత నిర్ములనే ఉల్లాస్ లక్ష్యమని ఎంపిడిఓ నూర్జహాన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో మండల స్థాయి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొదటి విడతలో మండలంలోని 500 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు చెప్పారు. వాలంటరీ టీచర్లచే ఉత్తమమైన పద్ధతుల ద్వారా బోధన ఉంటుందన్నారు. ప్రతి వాలంటరీ టీచరుకు 10 మంది చొప్పున నిరక్షరాస్యులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి, సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, గంగాధరం, బ్యాంక్ ప్రతినిధి చంద్ర, సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి గులాబ్ జాన్, కోశాధికారి లావణ్య, విఓఏలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం



**వీరబల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**
మండలంలోని వంగిమళ్ళ పంచాయతీ టెంకాయ చెట్ల పల్లి, పొలిమేరపల్లిలో గురువారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి తనిఖీ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ, చూడి తనిఖీలు నిర్వహించి 850 గొర్రెలు, మేకలకు, 62 పశువులకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది అన్నారు. 16 గర్భకోశ వ్యాధుల పశువులకు చికిత్స చేయడం జరిగిందన్నారు. పాడి రైతులు పశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి దిగుబడి పెంచుకోవాలని సూచించారు. అనంతరం పశువైద్యాధికారి కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ లందరికీ నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నాగరాజు, విఎల్ఓ జయప్రకాశ్, వెటర్నరీ అసిస్టెంట్లు ఆంజనేయులు, గణేష్, రాజేంద్ర, సిద్దమ్మ, బాలకళ్యాణ్, నాగేంద్ర, ప్రియాంక, మోనిక, సశాంక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాడిరైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పీలేరు,జనవరి 23 ప్రభాతవార్తః**
పాడిరైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పశువైద్యాధికారి ప్రదీప్రెడ్డి అన్నారు. గురువారం పీలేరు మండలం వేపులబైలు పంచాయతీపరిధిలో రెడ్డివారిపల్లె, వరంపాటివారిపల్లె, గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగదూడలకు పాముల మందులు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారని అన్నారు. పాడిఆవులకు గర్బకోశ వ్యాధుల చికిత్సలు చేశామన్నారు. ఈరెండు శిబిరాలలో మొత్తం 162 ఆవులకు వైద్యం అందించిన మందులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# సమాజంలో ఉన్నత వ్యక్తిగా రాణించాలంటే సాంఘిక శాస్త్రం అవసరం

ప్రొద్దుటూరు జనవరి 23 ప్రభాతవార్త

సమాజంలో మంచి వ్యక్తిగా రాణించాలంటే సాంఘిక శాస్త్రం చదవడం ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారి యు మీనాక్షి తెలిపారు. గురువారం స్థానిక పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో కడప జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు నేతాజీ జయంతి సందర్భంగా నేతాజీ సోషల్ క్లబ్ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మీనాక్షి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే కాకుండా జీవితంలో స్థిరపడే దశలో సాంఘిక శాస్త్రం యొక్క అవసరం ఎంతో ఉంటుందని సమాజంలో ఒక మంచి వ్యక్తిగా రాణించాలంటే సాంఘిక శాస్త్రం చదవాల్సిన అవసరం ఉందని తెలిపారు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కడప జిల్లాలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు మైలవరం మండల విద్యాశాఖ అధికారి బత్తిని చిట్టిబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం 150 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరు కావడం అనేది మామూలు విషయం కాదని దీన్ని బట్టి సాంఘిక శాస్త్ర ఉన్నత్యం అందరికీ అర్థమవుతుందని సమాజంలో మంచి విలువలు నేర్పేది సాంఘిక శాస్త్రం అని అందరు విద్యార్థులు శ్రద్ధగా సాంఘిక



శాస్త్రాన్ని చదవాలని పిలుపునిచ్చారు మరొక విద్యాధికారి శోభారాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని విద్యార్థులకు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు అనంతరం ఈ పోటీలలో ప్రతిభను చూసిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేసి విజేతలకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నేతాజీ సోషల్ క్లబ్ అధ్యక్షులు గురుకుమార్ కన్వీనర్ భాస్కరరావు ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్ ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు నరసింహులు కార్యవర్గ సభ్యులైన సుబ్రహ్మణ్యం బాబాసాహెబ్ గౌరీ లతా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచడంతో బహుమతులు

మైదుకూరు, జనవరి 23, ప్రభాతవార్త:

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ నవీన్ మరియు అధ్యాపకుడు డాక్టర్ పి.వి కృష్ణారెడ్డిలు జాతీయ సమైక్యత శిబిరం, మైసూర్ లో జనవరి 16 నుండి 22 వరకు జరిగినది. ఇందులో గ్రూప్ డాన్స్ లో మంచి ప్రతిభ కనపరచడం జరిగినది.ఈ కార్యక్రమము లో వాలంటీర్స్ మన రాష్ట్ర సంస్కృతిని, నాగరికతను, వైభవాన్ని వివిధ నృత్యాలు, ప్రదర్శనలు, పాటలు, ఆటల ద్వారా వివిధ రాష్ట్రాలకు పరిచయం చేశారు.భిన్న రాష్ట్రాల వాలంటీర్స్ గుజరాతీ, మరాఠీ, కేరళ, కన్నడ, తమిళ సంస్కృతుల ద్వారా, భాషా, యాస, సంస్కృతి, సమ్మేళనాలను ఆకళింపు చేయుకున్నారు. భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం నకు చక్కటి నిదర్శనంగా క్యాంపుని నిర్వహించటం తమలోని నిబిడీకృత లక్షణాలను పెంపొందించుకున్నారు. ముఖ్యంగా శ్రమదానం ద్వారా పరిసరాలను శుభ్రం చేయటం ద్వారా సామాజిక భాధ్యతను అలవరిచారు. పర్సనాలిటీ డెవలప్మెంట్,క్యారెక్టర్ బిల్డింగ్,స్ఫూర్తి ప్రదాతలు స్వామి వివేకానంద, మహాత్మగాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నాయకుల జీవిత విశేషాలు యువత ఆదర్శం, జాతీయ సమైక్యత యువత పాత్ర, ఆరోగ్యం, ఆదర్శాలను వివరించారు.డ్రగ్ అబ్యూస్,ఉమెన్ ఎంపవర్మెంట్, క్యాన్సర్ అవేర్నెస్ తదితర అంశాల పట్ల ప్రతేక కార్యక్రమాలను నిర్వహించరు.



యోగివేమన విశ్వ విద్యాలయ విద్యార్థులు గ్రూప్ డాన్స్,సోలో డాన్స్ లో మరియు పాటల పోటీలలో మంచి ప్రతిభ కనపరచటం ద్వారా బహుమతులను అందుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ పి.వి కృష్ణా రెడ్డిని ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ ను మరియు వాలెంటర్ నవీన్ ను ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్,సీనియర్ అధ్యాపకులు సుబ్బరాయుడు, రాదా రామ్,రామేశ్వర్ రెడ్డి, అయ్యవారు రెడ్డి,నవనీశ్వర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు



బద్వేలు, జనవరి 23 , ప్రభాతవార్త :

నారా లోకేష్ జన్మదిన వేడుకలు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. విజయమ్మ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తూ మంత్రి పదవిలోతనకు ఉన్న అనుభవాన్ని ప్రదర్శిస్తూ ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న లోకేష్ మరెంతో ఉన్నత స్థాయికిచేరుకోవాలని కోరుకుంటున్నామన్నారు. వీరితోపాటు కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న, పట్టణ నాయకులు వెంగళరెడ్డి, సింగసాని బుజ్జి, ఈగ వెంకటసుబ్బారెడ్డి, సింగరయ్య, ప్రసాద్, దద్దం నాగార్జున, లకిడి విజయభాస్కర్, రామచంద్రారెడ్డి, మహబూబ్‌బాష, కొంకుల రామక్రిష్ణ, రవికుమార్, కనమర్లపూటి రామసుబ్బయ్య, పరిటాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసు అనడం సిగ్గుచేటు



బద్వేలు, జనవరి 23, ప్రభాతవార్త

భూ కబ్జాల ఆరోపణలతో బద్వేల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాల్ స్వామి అరెస్టు అయిన రెండు నెలల తర్వాత బెయిల్ పై విడుదలైన సందర్భంగా వైయస్సార్సీపి నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు అనడం సిగ్గుచేటు అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాల్ స్వామి పేదల పక్షాన పోరాటం చేసి జైలుకు వెళ్లలేదని దళితుల, నిరుపేదల భూములు కాజేసి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నాడని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా అక్రమ కేసులు పెట్టి వేధించే సంస్కృతి మాకు గానీ మా పార్టీకి గాని లేదని, పేదల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయడం మాత్రమే తెలుసునని వారు ఈ సందర్భంగా తెలిపారు. నిజంగా తాము కక్షా రాజకీయాలు చేయాలనుకుంటే అక్రమ కేసులు పెట్టాలనుకుంటే వైసీపీ నాయకులు ఒక్కరు కూడా బయట తిరిగే వాళ్ళు కాదు అని హెచ్చరించారు. వైసీపీ నాయకుల అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయట పడుతుంటే జనంలో తిరిగే ధైర్యం లేక ఇటువంటి ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోషన్న , తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి ,బి. రామచంద్రారెడ్డి , మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి, బిగ్ బాస్ , సుబ్బరాయుడు యాదవ్, సింగరయ్య, లాయర్ ప్రసాద్, సింగసాని విజయ్ కుమార్, రమణ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు



మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :

విద్యాశాఖామంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నిమ్మనపల్లె సర్కిల్, సాయిబాబాగుడి, మున్సిపల్ కార్యాలయం, బెంగుళూరు బస్టాండు, ఎన్‌టిఆర్ సర్కిల్, చౌడేశ్వరీ కళ్యాణ మండపం, సర్కిల్, సొసైటికాలనీ, తట్టివారిపల్లెలో మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్, ఆర్‌జె.వెంకటేష్, బెల్లె రెడ్డిప్రసాద్, క్రిష్ణ, జేసిబి వేణు, చెన్నరాయుడు, భారతీ నాయుడు, కురవంక పద్మ, వినోద్, నందిని, నాగమణి, బాబునాయుడు, మార్పూరి నాగార్జునబాబు, లక్ష్మి, విజయమ్మ, శ్రీనివాసులునాయుడు, పూలకుంట్ల హరి, జీవినాయుడు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి తప్ప వర్ధంతిలేని

## భరతమాత ఏకైక ముద్దు బిడ్డ బోస్



బద్వేల్ అర్బన్, జనవరి 23 , ప్రభాత వార్త

జయంతి తప్ప వర్ధంతి లేని భరతమాత ఏకైక ముద్దు బిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్,జనవరి 23,గురువారం బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డు నందు గల సృజన్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు నందు గురువారం కరెస్పాండెంట్ పి.శ్రీనివాసుల్ రెడ్డి ఆధ్వర్యాన సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుక సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహారులర్పించి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మన భారతదేశం యొక్క ఒక విశిష్టమైన నాయకుడు, స్వాతంత్ర్య ఉద్యమం యొక్క అజేయ యోధుడు, నేతాజీ అని కొనియాడారు. మహనీయుల ఆశయాల సాధన కమిటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ దేశం కోసం నేను ఓడిపోయినా, మరణించినా పర్వాలేదు నా దేశం ఓడిపోకూడదు అని భారత దేశం నుండి బ్రిటీషు వారిని తరిమి కొట్టాలని యువతలో ప్రేరణను కలిగించిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అనంతరం "అరవిన్ ఫౌండేషన్"ద్వార ఆర్థిక సహాయంతో ఈ రోజు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు బద్వేలు గురుమూర్తి పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి పట్ల అవగాహన అవసరం



చిట్వేలి,జనవరి 23, ప్రభాతవార్త:

కుష్టువ్యాధి పట్ల అవగాహన అవసరమని ప్రధానోపాధ్యాయులు ఎ.బి. ఎన్.ప్రసాద్ తెలిపారు. గురువారం కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం లో భాగంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్ అన్సారీ మాట్లాడుతూ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నయం చేయవచ్చునన్నారు. ప్రధానంగా విద్యార్థులు కుష్టువ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల వారి గ్రామాల్లో అవగాహన కల్పించవచ్చునన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డి.పి. ఎం.ఓ. సురేష్, హెల్త్ సూపర్ వైజర్ ఇస్మాయిల్, ఎ.ఎన్.ఎం. పద్మావతి, ఆశా కార్యకర్తలు కన్యాకుమారి, సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ విద్యార్థులు

## వాహనాలు నడపడం చట్ట వ్యతిరేకం

పులివెందుల, జనవరి 23, ప్రభాతవార్త :

మైనారి విద్యార్థులు వాహనాల నడపడం చట్ట వ్యతిరేకమని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ ఉన్నారు. గురువారం 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఇందులో బాగంగా విద్యార్థులు ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనము నడిపే వారు లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ చుట్టుపక్కల తెలిసిన వారికి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వపరంగా ఆదుకుంటాం



అట్లూరు జనవరి 23 ప్రభాత వార్త :

మండలంలోని మారుమూల గ్రామమైన వరికుంట గ్రామానికి చెందిన సుమారు 25 నుంచి 30 కుటుంబాల ఎస్సీ ల కుటుంబీకులు జీవనాధారం కూలీ పని చేసుకుంటూ జీవించేవారు, కానీ ఆ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మరియు ఆధార్ కార్డులు, రేషన్ కార్డ్ లు, నివాస గృహాలు లేవనే విషయం తెలుసుకున్న అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు గురువారం ఆ గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో సమావేశ నిర్వహించి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ వరికుంట ఎస్సీ కాలనీ కి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని అందులో భాగంగా ముందుగా రెండు రోజుల్లో వీధిలైట్లు, అలాగే వచ్చే మంగళవారం ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు ఈ అవకాశాన్ని ఆయా కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వీరి కుటుంబాలకి చెందిన పిల్లలు ముందుగా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించాలని విద్యార్థి తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో వరికుంట సర్పంచ్ రమణ, పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ బాబు, ఉపత్తి సుబ్బారెడ్డి, యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, తుమ్మలూరు మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బాకరాపురంలో పశు ఆరోగ్య శిబిరం



దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద బాకారాపురం గ్రామంలో డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్య చికిత్సలు, గర్భకోశ చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందు పంపిణీ శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహణ సదస్సులు నిర్వహించారు. ఈ శిబిరంలో 4పశువులకు గర్భకోశ వ్యాధులు చికిత్స, 52లేగ దూడలకు మరియు 461 గొర్రెలు, మేకలకు నట్టల మందు తాపించారు. అలాగే సాధారణ చికిత్స 24చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో పశువైద్య సిబ్బంది బ్రహ్మయ్య, లక్ష్మీకాంత్, ఆరిఫ్, మహిత, సుప్రజ, రాజన్న, క్రిస్టోఫర్ మరియు పాడి రైతు సోదరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహణ



దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్.కవిత, ప్రసన్నలు మానసిక ఆరోగ్యంపై పేషంట్స్‌కు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్న విశయానికి ఒత్తిడికి గురికాకుండా, దురలవాట్లను మానుకునే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. అటువంటి వాళ్లు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం, శుక్రవారం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నందు ఓపీకి వస్తే ఉచితంగా అవసరమైన మందులు, కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ప్రతి నెల మూడవ గురువారం తాము దువ్వూరు ఆసుపత్రికి రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ రోషిణి, సూపర్‌వైజర్స్ రాజగోపాల్, సువర్ణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపికి భవిష్యత్తు నాయకుడు నారా లోకేసే.



రైల్వే కోడూరు జనవరి 23 ప్రభాత వార్త:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీలో భవిష్యత్తు నాయకులు నారా లోకేష్ అని టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద్ రెడ్డి తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డిలు అన్నారు. గురువారం రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినని పురస్కరించుకొని రాఘవ రాజాపురం టిడిపి కార్యాలయంలో భారీ కేకులు కట్ చేసి కార్యకర్తలకు టిడిపి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి భవిష్యత్తు ఉన్న ఏకైక నాయకుడు నారా లోకేష్ అని ఆయన అడుగుజాడలలో టిడిపి యువత నడుచుకోవాలన్నారు. మొట్టమొదటిసారిగా నారా లోకేష్ జన్మదిన కార్యక్రమం లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు ఇరువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ పరిశ్రమల ఛైర్మన్ కేకే చౌదరి, రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు రాష్ట్ర సామస్యతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తల్లెం రమణారెడ్డి, గంగరాజు వెంకటేశ్వరరాజు, సంఘరాజు రవి కుమార్ రాజు, ఎన్ ఎస్ ఆర్, వాసుదేవరెడ్డి, కట్ట బాలాజీ, బొక్కసమ్ చలపతి, శాలవ రమణ రాజు, తిప్పన రాజశేఖర్, జయచంద్ర, కంచిరాజు రామరాజు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, కొమ్మ శివ, పటాన్ మోల, సుంకేసుల రెడ్డి బాబు, హేమరాజ్, పోతురాజు నవీన్, పుష్పలత తోపాటు పలువురు టిడిపి కి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో రక్తదాన శిబిరం

మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :



నేతాజి సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హెల్పింగ్‌మైండ్స్ చే గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేషస్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో 32మంది రక్తదానం ఇచ్చారు. హెల్పింగ్‌మైండ్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రతి ఏడాది రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ శిబిరంకు విశేష స్పందన లభిస్తోందన్నారు. రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా తమ సంస్థన కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ బ్లడ్‌బ్యాంకు బాలచంద్రనాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ క్రిష్ణ, హెల్పింగ్‌మైండ్, సభ్యులు కిరణ్, చైతు, పవన్, చింటూ కార్తీక్, హర్ష, విక్రం, నబీబ్ పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ కీర్తి అజరామరం



బద్వేల్ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర తేవడంలోను మరియు అందులకు పౌరులను ఉత్సాహపరచడంలోను సుభాష్ చంద్రబోస్ ప్రత్యేక పాత్ర పోషించారని, ఆయన కీర్తి రాజారామరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్యలు పేర్కొన్నారు. గురువారం స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహాయోధుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయనకు ఆజాద్ హింద్ ఫౌజ్ అని పేరు కూడా ఉందని, అటువంటి మహనీయుల కృషి ఫలితమే మనము భారతదేశ స్వతంత్ర స్వేచ్ఛాయుతంతో జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి ముల్లపాటి పిచ్చయ్య కోశాధికారి గంగన్న, ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, చెన్నారాయుడు, సుబ్బారాయుడు, శ్రీరాములు, ప్రసాద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రాష్ట్రంలో పశువుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. వెంకట్రావు



రాజంపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె వెంకటరావు పేర్కొన్నారు. గురువారం ఆయన అన్నమయ్య జిల్లాల్లో పర్యటించారు. రాజంపేట డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. పశువైద్య శిబిరాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. రాజంపేట మండలపరిధిలో ములక్కాయపల్లి లో నిర్వహించిన పశువైద్యశిబిరంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ కె. వెంకట్రావు రైతు వెంకట్ రాజుకు ప్రభుత్వం సబ్సిడీ పై మంజూరు చేసిన గడ్డి కత్తిరించే యంత్రం,మినీ గోకులం పశువుల పాకను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు వైద్యశిబిరాలలో పాడి రైతులు విచ్చేసి పశువుల ఆరోగ్యసమస్యలను పరిష్కరించుకుంటున్నరన్నారు. 1936 గొర్రె,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, రాజంపేట డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై. విజయభాస్కర రావు, రాజంపేట ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కె. ప్రతాప్, అత్తిరాల పశువైద్యాధికారి డాక్టర్ కె. భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం. వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



ముద్దనూరు జనవరి 23 ప్రభాతవార్త

పశువైద్య శిబిరాలను పోషకలు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస, పశు వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందు అన్నారు. మండల పరిధిలోని పెనికలపాడు,యమవరం గ్రామాలలో ఈ శిబిరాన్ని పరిశీలించారు. పశువులకు గర్భకోశ వ్యాధులు, తిరగ కట్టడం, యదకు రాకపోవడం తదితర సమస్యలతో ఉన్న పశువులను పరీక్షించారు. పశువులు, 3695 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను అందజేశారు. కార్యక్రమంలో పశు సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయాలను కాపాడుకోవాలి



వాల్మీకిపురం జనవరి 23 ప్రభాతవార్త ః

సమాజంలో రోజురోజుకు అంతరించిపోతున్న మన హిందూ సాంప్రదాయాలను మనమే కాపాడుకోవాలని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని ప్యారంపల్లి పాఠశాలలో సంక్రాంతి, భోగి పండగలను నిర్వహించి, విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కట్టు, బొట్టు, నడవడికలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచలోనే మన హిందూ సాంప్రదాయం గొప్పదని. మన పూర్వీకుల పద్ధతులను మనం పాటించినప్పుడు మన విలువలను కాపాడుకోగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత



గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):

మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండల తెలుగు యువత సభ్యులు విరివిగా పాల్గొని రక్తదానం చేశారు. గురువారం టీడీపీ నాయకులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి సారథ్యంలో బోరెడ్డిగారిపల్లె, పూలికుంట యువత రక్తదానం చేశారు. సర్పంచ్ పార్థసారథిరెడ్డి యువగళం సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి తెలుగు యువత శివశంకర్, వీరాంజనేయులు, ఆంజనేయులు, బాలాజీ, నాగార్జున, మొరార్జీ వెంకటరమణలు రక్తదానం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, బాణసంచాలు పేల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, గోపాలయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, మాజీ వాటర్‌షెడ్ ఛైర్మన్ రెడ్డిప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, రామాంజులురెడ్డి, పద్మనాభయ్య తదితరులు పాల్గొన్నారు.